@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

హైదరాబాద్
శుక్రవారం
11-10-2024

వెల రూ.4.00
సంపుటి: 01 సంచిక: 10
పేజీలు: 04

Published From: Hyderabad
Editor: Mankali Tharun

## సీఎం ప్రకటలను నమ్మే పరిస్థితి లేదు



2

సంపాదకీయం



# మాటల యుద్ధం

3

**ఫోకస్ మార్క్**

మాంకలి తరుణ్ (జర్నలిస్ట్) ఫోకస్ టీవీ, నేటి ఫోకస్‌న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక చైర్మన్ చీఫ్ ఎడిటర్

## తొర్రూరు పెద్ద చెరువులో అంబరాన్నంటిన

# బతుకమ్మ సంబరాలు

3





## ఆదాయ పెంపు మార్గాలపై

# దృష్టి పెట్టాలి

- వార్షిక లక్ష్యాలను చేరుకోవడంలో శాఖల పనితీరును మెరుగుపరుచుకోవాలి
- ఆదాయం సమకూర్చే శాఖల లక్ష్యాలపై సమీక్ష
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 10:

రాష్ట్ర వార్షిక లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ పెంపు మార్గాలపై దృష్టిని సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదాయం సమకూర్చే శాఖల లక్ష్యాలపై ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. వార్షిక లక్ష్యాలు చేరుకోవడంలో శాఖల పనితీరును మెరుగుపరుచుకోవాలని చెప్పారు. సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతి కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మిగతా 2లో..



## రైతుల సంక్షేమమే

# లక్ష్యం

### సంక్రాంతికి మద్దులపల్లి మార్కెట్ యార్డ్ పెండింగ్ పనులు పూర్తి

- సన్న రకం వడ్లకు క్వింటాల్ రూ.500 బోనస్
- రైతులకు పూర్తి ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి పంటల బీమా పథకం అమలు
- ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి
- మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



## ఏపీ కేడర్‌కు ఆమ్రపాలి రోనాల్డ్ రోస్

- 11మంది అధికారుల విజ్ఞప్తిని తిరస్కరించిన కేంద్రం

2



## పేదల ఇళ్లు కూల్చడం సరికాదు

- పేదలను ఒప్పించి మాత్రమే ఖాళీ చేయించాలి
- మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్) - అక్టోబర్ 10:

మూసీ పరివాహక ప్రాంతాలకు చెందిన 8 జిల్లాల బీజేపీ అధ్యక్షులతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. మూసీ ప్రక్షాళన, హైడ్రా, ఆర్‌ఆర్‌ఆర్‌పై నేతలతో చర్చించారు.మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం సరికాదన్న కిషన్‌రెడ్డి.. పేదలను ఒప్పించి మాత్రమే ఖాళీ చేయించాలని, బలవంతంగా వారిని తరలించడం సరికాదన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో మిగతా 2లో..

## కేసీఆర్‌ను విమర్శించడమే

# మీ విధానమా?

- ఎక్కడ పడితే అక్కడ విమర్శించడమే పనా?
- ఒక్క సభలో అయినా కేసీఆర్‌ను విమర్శించకుండా మాట్లాడారా?
- అవన్నీ చెబితే బాగుండేది రేవంత్ రెడ్డి సారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


2



## తెలంగాణకు రూ.3,745కోట్లు

# విడుదల

- రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసిన కేంద్రం
- ఈసారి రూ.1,78,173కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం..
- అత్యధికంగా యూపీకి రూ.రూ.31,962కోట్లు



State-wise distribution of Net Proceeds of Union Taxes and Duties for October, 2024

| Sl. No | Name of State | Total (₹ Crore) |
|---|---|---|
| 1 | ANDHRA PRADESH | 7,211 |
| 2 | ARUNACHAL PRADESH | 3,131 |
| 3 | ASSAM | 5,573 |
| 4 | BIHAR | 17,921 |
| 5 | CHHATTISGARH | 6,070 |
| 6 | GOA | 688 |
| 7 | GUJARAT | 6,197 |
| 8 | HARYANA | 1,947 |
| 9 | HIMACHAL PRADESH | 1,479 |
| 10 | JHARKHAND | 5,892 |
| 11 | KARNATAKA | 6,498 |
| 12 | KERALA | 3,430 |
| 13 | MADHYA PRADESH | 13,987 |
| 14 | MAHARASHTRA | 11,255 |
| 15 | MANIPUR | 1,276 |
| 16 | MEGHALAYA | 1,367 |
| 17 | MIZORAM | 891 |
| 18 | NAGALAND | 1,014 |
| 19 | ODISHA | 8,068 |
| 20 | PUNJAB | 3,220 |
| 21 | RAJASTHAN | 10,737 |
| 22 | SIKKIM | 691 |
| 23 | TAMIL NADU | 7,268 |
| 24 | TELANGANA | 3,745 |
| 25 | TRIPURA | 1,261 |
| 26 | UTTAR PRADESH | 31,962 |
| 27 | UTTARAKHAND | 1,992 |
| 28 | WEST BENGAL | 13,404 |

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)- అక్టోబర్ 10:

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసింది. రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిచ్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్రం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే నెలవారీ పన్నుల వాటా రూ.89,086.50 కోట్లు కాకుండా.. ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసినట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులోనే ఒక నెల ముందస్తు చెల్లింపు (అడ్వాన్స్ పేమెంట్)ను కూడా చేర్చినట్టు వెల్లడించింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పన్నుల వాటా రూపంలో మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్






# రైతుల సంక్షేమమే లక్ష్యం

**ఖమ్మం బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్) -అక్టోబర్ 10:**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా నూతన మార్కెట్ కమిటీ పని చేయాలని, రైతులకు మద్దతు ధర అందేలా కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. గురువారం మంత్రులు ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రుల సమక్షంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా నియమించబడిన బి. హరినాథ బాబు, ఉపాధ్యక్షులుగా నియమితులైన వి. నరేందర్ రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించి పదవులు అందిస్తున్నామని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ పూర్తి చేసేందుకు 20 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. గతంలో తనకు పాలేరు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న త్రాగు నీరు, సాగు నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించామని, తిరుమలాయపాలెం మండలంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించడంతో ఎకరానికి కోట్ల రూపాయల విలువ కలిగిందని అన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని అత్యంత సాగునీరు వసతి కలిగిన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఉన్న నదుల మీద చెక్ డ్యాంలు, బ్రిడ్జి లు కట్టామని అన్నారు. ఇంటింటికి నల్లా పెట్టి త్రాగు నీరు అందించామని అన్నారు. కాల్వ క్రింద లేని మండలాలు పామాయిల్ సాగు చేయాలని, రైతులు మరింత లాభం పొందుతారని మంత్రి తెలిపారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి నలు వైపులా జాతీయ రహదారి వచ్చాయని, అన్ని గ్రామాలకు రోడ్లు వచ్చాయని అన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ క్రింద వచ్చిన పదవులు రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో వినియోగించాలన్నారు.


పాలేరు నియోజకవర్గానికి ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ క్రింద 18 వేల కోట్ల మాఫీ చేశామని మంత్రి తెలిపారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, సన్నాలు పండించే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఖమ్మం మార్కెట్ కు వచ్చే ఓవర్ లోడ్ ను మద్దులపల్లి మార్కెట్ గ్రహిస్తుందని అన్నారు. మద్ధులపల్లి వ్యవసాయ మార్కెట్ పెండింగ్ పనులు 3 నెలలో పూర్తి చేసి సంక్రాంతి నాటికి మార్కెట్ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని అన్నారు. 6 నెలల సమయంలో 4 గ్యారెంటీ అమలు చేశామని అన్నారు. 27 రోజులో సుమారు 18 వేల కోట్ల రుణాలు 24 లక్షల మంది రైతులకు మాఫీ చేశామని అన్నారు. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రుణాలు షెడ్యూల్ ప్రకారం చెల్లిస్తే పెండింగ్ రుణమాఫీ నిధులు సైతం ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని వర్గాల విద్యార్థుల కోసం 25 ఎకరాలలో సమీకృత గురుకులాల నిర్మాణం చేస్తున్నామని, శుక్రవారం మొదటి విడత సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి నెలాఖరు నాటికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ప్రతి ఇంటికి 5లక్షల రూపాయల సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదాయ పెంపు మార్గాలపై
# దృష్టి పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

**హర్షం వ్యక్తం చేసినా బీసీ సంక్షేమ సంఘం నేతలు..:**
తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. సంఘం నాయకులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని కలిసి ప్రభుత్వ నిర్ణయంపై వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీహరి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పాటు పలువురు బీసీ సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.




# తెలంగాణకు
## రూ. 3,745 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

రూ. 7,211 కోట్లు దక్కనుండగా... తెలంగాణకు రూ. 3,745 కోట్లు లభించనున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ కు రూ. 31,962 కోట్ల మేర పన్నుల వాటా కేటాయించారు. బీహార్ కు రూ. 17,921 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,987 కోట్లు, మహారాష్ట్రకు రూ. 11,255 కోట్లు, పశ్చిమ బెంగాల్ కు రూ. 13,404 కోట్లు, రాజస్థాన్ కు రూ. 10,737 కోట్లు, ఒడిశాకు రూ. 8,068 కోట్లు పన్నుల వాటా రూపేణా దక్కనున్నాయి.

# పేదల ఇళ్లు కూల్చడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి..)

ముందుగా కమర్షియల్ నిర్మాణాలను మాత్రమే కూల్చాలని ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంతో వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిందన్నారు. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరూ భయపడాల్సిన పనిలేదని, నిర్వాసితులకు అండగా కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నామన్నారు. శుక్రవారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించాలని నిర్ణయించుకున్నారు..కిషన్‌రెడ్డి. మూసీ సుందరీకరణ ప్రాజెక్టుతో తమ ఇళ్లు, దుకాణాలు కోల్పోయి నిర్వాసితులుగా మారుతున్న బాధిత ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకోనున్నారు. నగరంలోని లంగర్‌హౌజ్, కార్వాన్ ఏరియాల్లో కిషన్‌రెడ్డి పర్యటన కొనసాగుతుంది పార్టీ నేతలు చెబుతున్నారు. మరోవైపు హైడ్రాపై కూడా ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తోంది..తెలంగాణ బీజేపీ. ఈ మేరకు ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డికి లేఖరాసిన కిషన్‌రెడ్డి.. నిర్మాణాలకు ప్రభుత్వాలే అనుమతులిచ్చి ఇప్పుడు అక్రమం అంటే ఎలా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు వెళ్తే.. పేద, మధ్య తరగతి ప్రజలు ఏమైపోవాలన్నారు. కూల్చివేతలకు ముందు బాధితులతో ప్రభుత్వం చర్చించాలని లేఖలో డిమాండ్ చేశారు.

# సీఎం ప్రకటలను నమ్మే పరిస్థితి లేదు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)- అక్టోబర్ 10:**

బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదు.. ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నిర్బంధాలతోనే నడుస్తోందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగలను నమ్మించేందుకు ముఖ్యమంత్రి ఎన్నో ప్రకటనలు చేస్తున్నారని, కానీ వాటిని నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండానే 11వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు భర్తీ చేశారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణను వర్తింపజేస్తామని చెప్పిన సీఎం.. అమలు చేయకుండానే పోస్టులను భర్తీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుండా పోయిందన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలకు వర్గీకరణను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వర్గీకరణ తర్వాతే పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రూప్ 4 ఫలితాలు ఇప్పటికే 16 నెలలు ఆగిపోయాయని, వర్గీకరణ జరిగే వరకు మరో రెండు నెలలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేసి, కమిషన్ల పేరుతో జాప్యం చేసి, ఉన్న ఉద్యోగాలను కొల్లగొడుతామంటే మాదిగ జాతి ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ నెల 16న వరంగల్‌లో భారీ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆ సమావేశంలో ఎమ్మార్పీఎస్ కు చెందిన అన్ని కమిటీల సభ్యులు పాల్గొంటారని వెల్లడించారు.

# కేసీఆర్‌ను విమర్శించడమే మీ విధానమా?

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)- అక్టోబర్ 10:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఎక్కడ పడితే అక్కడ విమర్శించడమే మీ పనా? అని ప్రశ్నించారు. గత పది నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క సభలో అయినా కేసీఆర్‌ను విమర్శించకుండా మాట్లాడారా? అని నిలదీశారు. నిన్న ఉద్యోగ నియామక పత్రాలు అందించిన సమయంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరు సరికాదన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. విద్యార్థుల ముందు, గురువుల ముందు కేసీఆర్‌ను విమర్శించడమే మీ విధానమా ముఖ్యమంత్రి గారూ? అని ఎద్దేవా చేశారు. మాట్లాడేటప్పుడు అది ప్రభుత్వ కార్యక్రమమా? లేక పార్టీ కార్యక్రమమా? అనే విషయం మరిచిపోతున్నట్లుగా ఉన్నారని చురక అంటించారు. మీరు ఇచ్చామని చెబుతున్న టీచర్ పోస్టులు కేసీఆర్ మంజూరు చేసినవి కావా? హయ్యర్ ఎడ్యుకేషన్‌లో 3,202 పోస్టులు, యూనివర్సిటీలో 1,081 పోస్టులు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసినవి కావా? అని ప్రశ్నించారు. ఇంటర్, టెక్నికల్, కళాశాల విద్యకు సంబంధించి 3,896 కాంట్రాక్టు ఉద్యోగులను కేసీఆర్ రెగ్యులరైజ్ చేశారని చెబితే బాగుండేదన్నారు. ఎన్నికల ముందు మీరు చెప్పిన 25,000 టీచర్ పోస్టులు ఎందుకు ఇవ్వలేదో అదే గురువుల ముందు చెబితే బాగుండేదన్నారు. ఎన్నికలప్పుడు 6,000 పాఠశాలలు మూతపడ్డాయని అబద్ధం చెప్పిన మీరు, ఆ పాఠశాలల లిస్ట్ విడుదల చేస్తే బాగుండేదని వ్యాఖ్యానించారు. 'మన ఊరు మన బడి' కార్యక్రమం ఎందుకు ఆపేసారో చెబితే బాగుండేదన్నారు. 6 లక్షల మంది పేద విద్యార్థులు చదువుతున్న... కేసీఆర్ ప్రవేశపెట్టిన గురుకులాలను తమ ప్రభుత్వం నిర్వీర్యం చేద్దామనుకుంటుందని చెబితే బాగుండేదని ఎద్దేవా చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీంను ఎందుకు ఆపేశారు? ఎన్నికల సమయంలో చెప్పినట్లు ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఎప్పుడు ఇస్తారు? 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న మీరు మిగతా పాఠశాలలను ఎందుకు గాలికి వదిలేశారు? ఇవన్నీ చెబితే బాగుండేదన్నారు.

# ఏపీ కేడర్‌కు ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్

- **11మంది అధికారుల విజ్ఞప్తిని తిరస్కరించిన కేంద్రం..**

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)- అక్టోబర్ 10:**





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రం షాక్ ఇచ్చింది. తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయించింది. ఈ మేరకు ఆయా అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, వాకాటి కరుణ, మల్లెల ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో 16లోగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఐపీఎస్‌లు అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మొహంతిని కేంద్రం ఆదేశించింది. ఏపీ, తెలంగాణ కేడర్ విభజనపై కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇదిలా ఉండగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. తాజా కేంద్రం నిర్ణయంతో ఆమె ఏపీకి వెళ్లనున్నారు. ఇది సీఎం రేవంత్‌రెడ్డికి ఓ విధంగా షాక్ అనే చెప్పాలి.

# ఉత్పత్తి, ఉత్పాదకత పెంచకపోతే ప్రమాదంలో సింగరేణి

- బొగ్గు అమ్మకం లాభాలు అంతంతే
- విద్యుత్ అమ్మకాలు, ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ వల్లే ఎక్కువ లాభాలు
- భూగర్భంలో టన్నుకు రూ.6000 నష్టం
- ఓపెన్‌కాస్టలలో యంత్ర వినియోగం తగ్గడం విచారకరం
- ఉద్యోగులు పని సంస్కృతిని మార్చుకోవడం అత్యవసరం
- ప్రైవేట్కు ధీటుగా పడాలంటే ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిందే
- కార్మిక సంఘాలు కూడా ఉత్పాదకత పెంపుదలకు సహకరించాలి: సీఎండీ ఎన్.బలరామ్

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)- అక్టోబర్ 10:**

సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్ కోసం సంస్థ ఆర్థిక స్థితి గతులపై ఉద్యోగులకు పూర్తి అవగాహన ఉండాలని సింగరేణిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో, లాభాల వాటా పంపిణీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించిన నేపథ్యంలో గురువారం సింగరేణి వ్యాప్తంగా ఉజ్వల సింగరేణి – ఉద్యోగుల పాత్ర అన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ముఖ్య అతిథిగా మాట్లాడి కంపెనీ ఆర్థిక పరిస్థితులను, పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోకపోతే కంపెనీ మనుగడ చాలా కష్టమని, పని సంస్కృతిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కార్మికులతో పాటు కార్మిక సంఘాలు కూడా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక స్థితిగతులను ఉద్యోగులతో పంచుకున్నారు. ఇప్పుటి వరకు సింగరేణి సంస్థ సాధిస్తున్న లాభాలు కేవలం బొగ్గు ఉత్పత్తి వల్లనే అని చాలామంది భావిస్తున్నారని, కానీ వాస్తవానికి బొగ్గు వల్ల వస్తున్న లాభాల కన్నా ఇతరత్రా ఫైనాన్షియల్ ఇంజనీరింగ్ వల్ల సమకూరుతున్న నిధులతోనే లాభాలు పెరిగాయన్నారు. సంస్థ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం గత నాలుగేళ్లలో అనేక విప్లవాత్మక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్థిక పరపతి గతంలో ఏఏ–గా ఉండేదని, దీనిని చక్కదిద్దడం కోసం చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు సింగరేణి సంస్థ ఏఏ ప్లస్ స్థాయికి చేరింది అన్నారు. గతంలో సింగరేణి సంస్థ అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగేదని, ఇప్పుడుసింగరేణి సంస్థ ఆర్థిక పరపతి పెరిగినందు వల్ల బ్యాంకులు వారు సింగరేణి సంస్థకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పులను తక్కువ వడ్డీలకు ఇచ్చే బ్యాంకులకు బదలాయించడంతో వడ్డీ భారం తగ్గిందన్నారు. బకాయిల వసూలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. సింగరేణికి బకాయిలు పడిన పలు విద్యుత్ వినియోగదారులకు సింగరేణి పరపతితో తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం జరిగిందని, తద్వారా సింగరేణి సంబంధించిన బకాయిలు దాదాపు 20 వేల కోట్లు వసూలు అయ్యాయని తెలిపారు. దీనివల్ల తక్కువ వడ్డీకి విద్యుత్ సంస్థలకు రుణాలు లభించడం వల్ల కోట్లాది మంది విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గిందన్నారు.

కంపెనీ భవిష్యత్ కోసం చేసిన డిపాజిట్ల వల్ల వచ్చే వడ్డీ ఆదాయం రూ.900 కోట్లకు పైగా ఉంటోందని, అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఏడాదికి సుమారు 500 కోట్ల రూపాయల లాభం సమకూరుతుందని, ఇవన్నీ కలిసి సింగరేణి సంస్థ లాభాల్లో ఉన్నట్లు కనపడుతుందన్నారు. సింగరేణి వాస్తవ ఆర్థిక పరిస్థితి తెలియక అందరూ సింగరేణి వద్ద కోట్లాది రూపాయల లాభాలు ఉంటున్నాయని భావించి తమ తమ డిమాండ్లను ముందు పెడుతున్నారని, కనీసం సింగరేణి అధికారులు ఉద్యోగులకైనా సరే వాస్తవ పరిస్థితి తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భూగర్భంలో టన్ను బొగ్గు ఉత్పత్తికి 10000 ఖర్చు అవుతుండగా, బొగ్గు అమ్మకం ధర కేవలం 5000 లోపే ఉందని, టన్నుకు సుమారు 5000 నుండి 6000 రూపాయల నష్టం వాటిల్లుతోందన్నారు. భూగర్భ గనుల్లో ఉన్న ఎస్ డి ఎల్, ఎల్ హెచ్ డి యంత్రాలను రోజుకు కేవలం 6 గంటలు మాత్రమే వినియోగిస్తున్నారని, కనుక నష్టాలు భారీగా ఉంటున్నాయన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో కూడా భారీ యంత్రాల వినియోగం 24గంటల్లో కేవలం 12 గంటలు మాత్రమే ఉంటుందని, ఈ విధంగా మొత్తం మీద చూస్తే బొగ్గు అమ్మకం ద్వారా లభించే లాభాలు దాదాపు 1 శాతం కన్నా తక్కువగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను లాభాల బాటలో తీసుకెళ్లడం కోసం తమ యూనియన్ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. సింగరేణి సంస్థ నష్టాలు ఉన్నప్పుడు లాభాల్లోకి తీసుకురావడానికి కార్మికులంతా కలిసి యాజమాన్యంతో సహకరించారని అన్నారు.



# మాటల యుద్ధం

## ఫోకస్ మార్క్

మాంకలి తరుణ్ (జర్నలిస్ట్) ఫోకస్ టీవీ, నేటి ఫోకస్‌న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక చైర్మన్ చీఫ్ ఎడిటర్

తెలంగాణ రాష్ట్ర సర్కార్, ప్రతిపక్షం నడుమ మాటల యుద్ధం జరుగుతోంది. ఉద్యోగాల నోటిఫికేషన్‌తో పాటు భర్తీ ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో ఇరు పార్టీల నడుమ అగ్గి రాజుకున్నట్లు అయింది. కాగా డీఎస్సీ-2024 విజేతలకు తాజాగా నియాకమ పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అందించారు. వారికి నియామక పత్రాలు ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తమ కలలు నెరవేరుతాయని నిరుద్యోగులు భావిస్తే.. కేసీఆర్ మాత్రం వారిని మోసం చేశారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90రోజుల్లోనే 30వేల ఉద్యోగాలిచ్చిందని చెప్పారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు స్పందించిన బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. కేసీఆర్ హయాంలో రికార్డు స్థాయిలో లక్షా 62వేల ఉద్యోగాలు ఇచ్చామని.. అయితే ఆ విషయాన్ని తమ పార్టీ ప్రచారం చేసుకోలేకపోయిందన్నారు మాజీ ఎంపీ వినోద్‌కుమార్ అన్నారు. ఇప్పుడున్న మార్కెటింగ్‌లో రేవంత్‌ను మించినవారు లేరని ఎద్దేవ చేశాడు. అంతేకాకుండా విద్యార్థులు, గురువుల ముందు కేసీఆర్‌ను విమర్శించడమే మీ విధానమా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఈ ప్రభుత్వం ఇచ్చామని చెప్తున్న టీచర్ పోస్టులు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసినవి కాదా అని నిలదీశారు. ఎన్నికల ముందు మీరు చెప్పిన 25 వేల టీచర్ పోస్టులు ఎందుకు ఇవ్వలేదో ఆ గురువుల ముందు చెప్తే బాగుండేదన్నారు. ఎన్నికలప్పుడు 6వేల పాఠశాలలు మూతపడ్డాయని అబద్ధం చెప్పి న రేవంత్‌రెడ్డి.. ఆ పాఠశాలల లిస్ట్ విడుదల చేస్తే బాగుండేదన్నారు. మరో పక్కా డీఎస్సీపైనా బీఆర్ ఎస్ నేతలు కుట్రలు పన్నారని అయినా 65రోజుల్లో నే ప్రక్రియ పూర్తి చేశామంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం అంటోంది. కాగా బీఆర్ఎస్ నేతలు మాత్రం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని మండిపడుతున్నారు.లేదు తాము ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నిశాఖలలో ఉద్యోగాలు భర్తీచేసేం దుకు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొంటుంది. గత పదేళ్లలో రైతులకు రుణ మాఫీ చేస్తామని 2014 మెనిఫెస్టోలో రా సుకొని అవి కాగితాలకే పరిమితం చేశారే తప్పా రైతులకు రుణమాఫీ చేయలేదని కాంగ్రె నేతలు ఆరోపిస్తున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి నాయక త్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం జూల్కై 18, 2024న మొదలుపెట్టి ఆగస్టు 15, 2024 వరకు మూడు దశలలో 22,22,067 మందికి రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేసింది. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రమాణం అమలు చేసి చూపించారు. పేర్లలో అచ్చుతప్పులు, కుటుంబ నిర్ధారణ వంటి సాంకేతిక సమస్యల కారణంగా మిగిలిన వాటిని పూర్తి చేయడానికి జిల్లాల్లో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తోంది. ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి తన 8 నెలల కాలంలోనే 22.22 లక్షల మందికి సుమారుగా 18 వేల కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమచేసి రుణ విముక్తులను చేశారు. వారు చేయకపోగ చేసే తమపై బురద చల్లే ప్రయత్నం బీఆర్ఎస్ పార్టీ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నేతలు వాపోతున్నారు. ఇలా నిత్యం అధికార పార్టీ, ప్రతిపక్షపార్టీ టీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది.

# తొర్రూరు పెద్ద చెరువులో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

- పూలనే దేవతలుగా పూజించే సాంప్రదాయానికి ప్రతీక తెలంగాణ సద్దుల బతుకమ్మ పండుగ
- సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- బతుకమ్మ ఎత్తుకుని మహిళలతో కలిసి ఆడిపాడిన యశస్విని రెడ్డి



**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 10:**

పట్టణ కేంద్రంలోని సద్దుల పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గంలో పలుచోట్ల ఉత్సాహంగా పాల్గొన్నారు.. ప్రజలలో జోష్ నింపారు.. బతుకమ్మను ఎత్తుకొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.. అనంతరం ఆయా చోట్ల మహిళలతో మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కోలాటం కూడా ఆడారు... మహిళలో పండుగ ఉత్సాహాన్ని నింపుతూ వారితో మమేకమై ఎమ్మెల్యే బతుకమ్మ ఆడటం అందరిలోనూ ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ దసరా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ బతుకమ్మ పండుగ అన్నారు.. పకృతిలో లభించే తీరక్క పూలను సేకరించి వాటిని అందంగా వలయా కృతిలో పేర్చి అమ్మవారు ఆ పార్వతీ దేవికి ప్రతిరూపమైన గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ అన్నారు.. ప్రపంచంలో ఆడబిడ్డలు పువ్వులను పూజించే సాంస్కృతి మన రాష్ట్రంలోనే ఉంది.. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం ఈ బతుకమ్మ పండుగకు ప్రపంచ ఖ్యాతి లభించింది అన్నారు.. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచింది.. బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగగా నిర్ణయించి నిర్వహిస్తున్నారు.. బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకున్న పండుగలు సద్దుల బతుకమ్మ దసరా పండుగలు అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివరించారు.. అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను.. మరోసారి ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు అనే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు బిజ్జల అనిల్, దొంగరి శంకర్, బుసాని రాము, గజానంద్, శ్రవణ్, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, సీనియర్ నాయకులు నిరంజని రెడ్డి, హనుమాండ్ల తిరుపతి రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేష్, కృపాకర్ రాజ్, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించిన పులిమామిడి మమత రాజు దంపతులు

**ఫోకస్ న్యూస్, (సదాశివపేట టౌన్)-అక్టోబర్ 10:**



సదాశివపేట పట్టణంలో గురునగర్ కాలనీలో సద్దుల బతుకమ్మ సందర్భంగా పులిమామిడి రాజు మమత దంపతులు తమ కాలనీ ప్రాంగణంలో చివరి రోజున భారీ బతుకమ్మను ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాల నీవాసులందరూ కోలాటాలతో, బతుకమ్మ పాటలతో అలరించడం జరిగింది. ఇట్టి వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతిలో భాగంగా పూలను పూజించడం, చెరువుల ను పూజించడం ఒక సాంప్రదాయమని వారు తెలియజేశారు. ప్రతి సం వత్సరం మహిళలందరూ కలిసి ఒకే చోటున గూడి నవరాత్రులలో 9వ రోజున ఈ సద్దుల బతుకమ్మ సంబరాలు కాలనీ వాసులందరూ కలిసి అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని వారు తెలియజేయడం జరిగింది. ఉదయం నుండి మహిళలందరూ కలిసి భక్తిశ్రద్ధలతో ఇంత చక్కటి బతుకమ్మను ఏర్పాటు చేసినందుకు కాలనీ వాసులందరికి పులి మామిడి రాజు వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే శారు. ఇట్టి కార్యక్రమంలో పులిమామిడి మమత, అనిత, లక్ష్మి, మధు, తాలెల్మరాణి చిన్నారులు పాల్గొన్నారు.




## శ్రీ దేవి పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, (సికింద్రాబాద్ కంటోన్మెంట్)-అక్టోబర్ 10:**

న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ వికర్ సెక్షన్ లోని శ్రీ దేవి పోచమ్మ ఆలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, అశోక్ కుమార్ తెలిపారు. మహోత్సవంలో భాగంగా అమ్మవారు భక్తులకు వివిధ రూపాలలో దర్శనమిచ్చారు. అమ్మవారికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానికులు గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోట్ బుక్స్ ను జంపన ప్రతాప్ ఆలయంలో చిన్నారులకు అందజేశారు. సరస్వతి దేవి కటాక్షంతో బుద్దిగా చదువుకోవాలని చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎం అశోక్ కుమార్, అరుణ్ యాదవ్, యాదవ రావు, సాయిబాబా యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా న్యూ బోయిన్ పల్లి పీఎస్ సమీపంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపంలో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మెన్ జంపన ప్రతాప్, అర్. ప్రభుకుమార్ గౌడ, స్టాన్లీ, సత్యనారాయణ, మునిరాజ్,, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలను వినియోగించుకోవాలి

## బాలనాగయ్య చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్




**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా తీసుకొస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తద్వారా సమ సమాజం నిర్మాణం రూపం దిద్దుకుంటుందని లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాల నాగయ్య అన్నారు. గురువారం వనపర్తి పట్టణ సమీపంలో శ్రీనివాస్ పురం గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో పేద, మహిళ ,వృద్ధుల తదితర వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు ప్రవేశపెట్టారని అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాదులు డి.కృష్ణయ్య, ఎం.ఆంజనేయులు, ఎం.రఘు, సఖి కేంద్ర నిర్వాహకురాలు కవిత మహిళా చట్టాలు గృహహింస, ఫోక్సో, తదితర చట్టాలపై మాట్లాడి అవగాహన కల్పించారు . కార్యక్రమంలో లోక్ అదాల సంస్థ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



